కేటీఆర్‌ను కలిసిన మాజీ ఎంపీటీసీ

నర్సింహులపేట, డిసెంబర్ 12 : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావును హైదరాబాద్‌లో గురువారం నర్సింహాపురం బంజరకు చెందిన మాజీ ఎంపీటీసీ మారపంగు వెంకన్న మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరుగ్యారెంటీల అమలులో పూర్తిగా విఫలమైందని, ప్రజల పక్షాన పోరాటం చేస్తున్న కేటీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపినట్లు చెప్పారు.

కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న వెంకన్న

మహాకుంభ పుణ్యక్షేత్ర యాత్రకు ప్రత్యేక రైలు

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 12 : మహాకుంభ పుణ్యక్షేత్ర యాత్ర (త్రివేణి సంఘం, కాశీ విశ్వనాథ్, శ్రీ రామ జన్మభూమి, హనుమాన్ గార్హి)కు ఇండియన్ రైల్వే క్యాటరింగ్, టూరిజం కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక ట్రైన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు టూరిజం ఎగ్జిక్యూటివ్ పవన్‌సింగర్ తెలిపారు. గురువారం పట్టణంలోని రైల్వేస్టేషన్‌లో నిర్వహించిన సమావేశంలో యాత్రకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ప్రత్యేక ట్రైన్‌ను వచ్చే జనవరి 19 నుంచి 26 వరకు ఏడు రాత్రులు, ఎనిమిది రోజులపాటు నడుపుతామన్నారు. ఈ స్పెషల్ ట్రైన్ ప్రధానంగా సికింద్రాబాద్, భువనగిరి, జనగామ, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మదిర, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామల్‌కోట, తుని, దువ్వాడ, పెందుర్తి వరకు ఉంటుందన్నారు. స్లీపర్ క్లాస్, ఏసీ బోగీల సౌకర్యం ఉందని, ప్రయాణికుడికి రూ.22,635 చొప్పున టికెట్ చార్జి ఉంటుందన్నారు. ఇందులోనే టీ, టిఫిన్, భోజన సదుపాయం కల్పించ బడుతుందన్నారు. టూర్‌కు సంబంధించిన అన్ని వసతులు, సెక్యూరిటీ సౌకర్యం ఉంటుందని, ఆసక్తి గల వారు వెబ్‌సైట్ ద్వారా టికెట్లు బుక్ చేసుకోవాలన్నారు. మరింత సమాచారం కోసం 9281030711, 9281030749 నంబర్లలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో టూరిజం మార్కెటింగ్ ఇన్‌చార్జి నరేశ్‌బాబు, టీఎం ప్రశాంత్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టూరిజం ఎగ్జిక్యూటివ్ పవన్ సింగర్

ఏకలవ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

తొర్రూరు, డిసెంబర్ 12 : రాష్ట్ర ప్రభుత్వం ఏకలవ్య కార్పొరేషన్‌కు పాలకమండలిని వెంటనే ఏర్పాటు చేయాలని ఏఐవైహెచ్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ సాయిలు అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలో నిర్వహించిన ఎరుకల హక్కుల పోరాట సమితి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ తీర్మానంతో ఏకలవ్య కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడాన్ని స్వాగతిస్తున్నామని, కార్పొరేషన్‌కు రూ.500 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. కార్పొరేషన్ చైర్మన్, డైరెక్టర్లను నియమించకపోతే ఎరుకల సామాజిక అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎరుకుల సంఘం సీనియర్ నాయకుడు నడిగడ్డ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు నడిగడ్డ సంపత్, పట్టణ అధ్యక్షుడు సదానందం, గౌరవ సలహాదారులు వీరాసోములు, యువజన నాయకులు సందీప్ పాల్గొన్నారు.

ఎరుకల హక్కుల పోరాట సమితి నాయకులతో మాట్లాడుతున్న ఏఐవైహెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకులు

త్రోబాల్ ప్లేయర్‌కు సన్మానం

గూడూరు,డిసెంబర్ 12: ఇంటర్నేషనల్ త్రోబాల్ ప్లేయర్ దయ్యాల భాగ్యను బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు గురువారం సన్మానించారు. వికలాంగుల విభాగంలో ఈ నెల 3 నుంచి 5 వరకు కంబోడియాలో జరిగిన సిట్టింగ్ పారా త్రో బాల్ పోటీల్లో దేశం తరపున ప్రాతినిధ్యం వహించిన భాగ్య స్వర్ణ పతకం సాధించింది. ఈ సందర్భం గా ఆమె గురువారం తన స్వగ్రామం గొల్లగూడేనికి చేరుకోగా, బీఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూకల సురేందర్, కటార్‌సింగ్, రహీం, చీదురు వెంకన్న, ఏదునూరి వెంకన్న, నాగరాజు, శ్రీహరి, ఎడ్ల రమేశ్, బెజ్జం రమేశ్, కుమార్, రాములు, రామ్మూర్తి, సురేశ్ పాల్గొన్నారు.

భాగ్యను సన్మానిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.

NT-338978-All

CHANGE OF NAME

★I, MEER YAKUB PASHA R/o. 11-23-1359/A, L.B. Nagar, Warangal hereby changed the name of my minor daughter from BUSHRA MEER YAKUB TO BUSHRA. Hence forth, she will be known as BUSHRA D/o MEER YAKUB PASHA.

NTW-17398

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివాదించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

17న చలో హైదరాబాద్

తొర్రూరు, డిసెంబర్ 12: రాష్ట్ర వ్యాప్తంగా 12వేల గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న 60వేలమంది సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికుల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో డిసెంబర్ 17న హైదరాబాద్‌లో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ (టీయూసీఐ అనుబంధం106) రాష్ట్ర అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు. గురువారం తొర్రూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను విస్మరించిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పాడియాబీకు, గుండాల సోమనర్సయ్య, బుచ్చి లింగం, లింగమూర్తి, రాము, వెంకన్న పాల్గొన్నారు.

వరి సాగులో మెళకువలు పాటించాలి

కురవి(సీరోలు), డిసెంబర్ 12 : యాసంగి పంటలు సాగుచేసే రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని మండల వ్యవసాయాధికారి చాయారాజ్ సూచించారు. సీరోలు మండలంలోని పలు గ్రామాల్లో వరి క్షేత్రాలను గురువారం ఆమె సందర్శించి మాట్లాడారు. డిసెంబర్ మొదటి వారం వరకు నార్లు పోసుకుంటే అధిక ఉష్ణోగ్రతల నుంచి, ఏప్రిల్ లేదా మే మాసంలో వచ్చే అకాల వర్షాల నుంచి పంటను ముగించుకునే అవకాశం ఉంటుందన్నారు. యాసంగిలో వరిని నేరుగా విత్తుకునే పద్ధతిని పాటించాలన్నారు.

తూతూ మంత్రంగా సీఎం కప్ పోటీలు

- ముగిసిన పోటీలు
- ముగ్గురికి కూడా బహుమతులు ఇవ్వని వైనం
- అరకొర వసతులు
- నిరుత్సాహంగా క్రీడాకారులు

నెల్లికుదురు, డిసెంబర్ 12 : గ్రామీణ స్థాయిలో క్రీడా అణిముత్యాలను వెలికితీయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన మండలస్థాయి సీఎం కప్ పోటీలను అధికారులు తూతూమంత్రంగా నిర్వహించారు. నెల్లికుదురు మండలంలో రెండు రోజులపాటు జరిగిన ఈ క్రీడలు గురువారం ముగిశాయి. అరకొర వసతులతో పోటీలు నిర్వహించడంతో క్రీడాకారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. కనీసం తాగునీటి సౌకర్యాన్ని కూడా పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంచలేకపోయారని అసహనం వ్యక్తం చేశారు. క్రీడల్లో పాల్గొని నైపుణ్యాన్ని ప్రదర్శించి విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతులు కూడా ఇవ్వకపోవడంతో నిరాశగా వెనుదిరిగారు.

జిల్లాస్థాయికి ఎంపికైన జట్లు ఇవే..

మండల స్థాయిలో నిర్వహించిన సీఎం కప్ పోటీల్లో బాలురు, బాలికల విభాగంలో 12 జట్లు జిల్లా స్థాయికి ఎంపికైయినట్లు క్రీడల కన్వీనర్ ఎంపీడీవో బాలరాజు తెలిపారు. బాలుర విభాగంలో కబడ్డీ ప్రథమ స్థానం జడ్పీహెచ్ ఎస్ ఆలేరు, ద్వితీయ స్థానంలో టీజీఎం ఎస్ నెల్లికుదురు, ఖోఖో క్రీడలో ప్రథమ స్థానం, ద్వితీయ స్థానం జడ్పీహెచ్ఎస్ ఆలేరు, వాలీబాల్‌లో ప్రథమస్థానం మునిగలవీడు, ద్వితీయ స్థానం నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలికల విభాగంలో కబడ్డీ ప్రథమ స్థానం నెల్లికుదురు మోడల్ స్కూల్, ద్వితీయ స్థానం జడ్పీహెచ్ఎస్ ఆలేరు, వాలీబాల్‌లో ప్రథమస్థానం నెల్లికుదురు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ద్వితీయ నెల్లికుదురు మోడల్ స్కూల్ నిలిచాయి. చెస్‌లో ప్రథమ స్థానం నెల్లికుదురు ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ద్వితీయ స్థానంలో నెల్లికుదురు మోడల్ స్కూల్‌లు నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలరాజు, తహసీల్దార్ కే రాజు, ఎంపీవో పద్మ, మండల విద్యాశాఖ అధికారి ఏ రాందాస్, పంచాయతీ సెక్రటరీ రాజేశ్ పాల్గొన్నారు.

విజేతలుగా నిలిచిన క్రీడాకారులు

ఉక్కు ఫ్యాక్టరీతో ఉపాధి కల్పించాలి

కురవి, డిసెంబర్ 12 : బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని వెంటనే ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలని, ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఆకుల రాజు అన్నారు. ప్రజా సమస్యల అధ్యయనం సందర్భంగా గురువారం రాజోలు గ్రామంలో చేపట్టిన సర్వేను మండల కార్యదర్శి మలేడి కోటయ్యతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ.. పార్లమెంటు సమావేశాల సందర్భంగా కిషన్‌రెడ్డి చేసిన ప్రకటన ప్రజలను పక్కదోవ పట్టించేలా ఉందన్నారు. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని విభజన చట్టంలో పేర్కొన్నారని, ఏర్పాటు చేయడంలో కేంద్రం నిర్లక్ష్యం చేసిందన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ కూడా శ్రద్ధ చూపడం లేదన్నారు. పార్లమెంట్ సమావేశాల్లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి బయ్యారంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు అవకాశాలు లేవని చెప్పడం బీజేపీ చేతకానితనానికి నిదర్శనమన్నారు. ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయకపోతే సీపీఎం మిలిటెంట్ పోరాటానికి సన్నద్ధమవుతుందన్నారు. కార్యక్రమంలో రాజోలు కార్యదర్శి నాళం వెంకన్న, మండల కమిటీ సభ్యులు మనోహర్, నాయకులు మల్సూర్, గొల్లపల్లి కృష్ణ, వెంకట్ పాల్గొన్నారు.

రాజోలు గ్రామంలో సర్వే నిర్వహిస్తున్నన్న సీపీఎం నాయకులు

మీడియాపై దాడిని ఖండించాలి

గంగారం : మీడియా ప్రతినిధి రంజిత్‌పై సినీ నటుడు మోహన్‌బాబు దాడిని ఖండిస్తున్నామని ఆదివాసీ హక్కుల పోరాట సమితి, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు సువర్ణపాక వెంకటరత్నం అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆదివాసీ సంఘం నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో మీడియాపై దాడులు పెరిగిపోతున్నాయని, దీనిని తీవ్రంగా ఖండించాలన్నారు. మోహన్‌బాబుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ తుడుందెబ్బ సంఘం నాయకులు చుంచ శ్రీనివాస్, జెజ్జరి రాము, నాగేశ్వరావు, భర్క భరత్, మొల్కం వంశీ, సురేందర్ పాల్గొన్నారు.

చైర్మన్‌ను సన్మానించిన మాజీ చైర్మన్

కేసముద్రం : మార్కెట్ చైర్మన్ సంజీవరెడ్డిని గురువారం మార్కెట్ కార్యాలయంలో మార్కెట్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మర్రి నారాయణ రావు సన్మానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో నిర్వహించిన వివిధ అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ మాజీ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, కార్యదర్శి అమరలింగేశ్వర్‌రావు, గ్రేడ్-3 కార్యదర్శి రాజేంద్రప్రసాద్, రైతులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

తొర్రూరు : సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాములు, రిసోర్స్ పర్సన్ రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం కళాశాలలో విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ తమ వ్యక్తిగత బ్యాంకింగ్, ఇతర వివరాలు అపరిచితులతో పంచుకోవద్దని సూచించారు. సైబర్ నేరాలకు గురైనప్పుడు 1930 ట్రోల్ ఫ్రీ నంబర్‌కు డయల్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ వాల్యనాయక్, అధ్యాపక బృందం రవీందర్‌రెడ్డి, నగేశ్, వెంకన్న, నాన్ టీచింగ్ స్టాఫ్, పాల్గొన్నారు.

వంట నిర్వాహకులు మాస్కులు ధరించాలి

దంతాలపల్లి : మధ్యాహ్న భోజన నిర్వాహకులు నెత్తికి, మూతికి మాస్కులు ధరించాలని తహసీల్దార్ చంద్రరాజేశ్వర్ సూచించారు. గురువారం మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్, పీఎస్ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మాట్లాడారు. భోజనంలో వెంట్రుకలు, తుప్పర్లు పడకుండా జాగ్రత్తలు తీసుకునేందుకు వంట నిర్వాహకులు తప్పనిసరిగా మాస్కులు ధరించాలన్నారు. భోజనంలో నాణ్యత లోపిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వివేక్‌రాం, ఆర్ఐ నజీముద్దీన్, పంచాయతీ కార్యదర్శి వెంకన్న పాల్గొన్నారు.

దొరికిన సెల్‌ఫోన్ అప్పగింత

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలోని చెరువుకట్టపై దొరికిన సెల్‌ఫోన్‌ను పోలీసులు బాధితులకు అప్పగించారు. వివరాల్లోకి వెళితే.. అయ్యగారిపెల్లి గ్రామానికి చెందిన మహేందర్ బైక్‌పై ఇనుగుర్తికి వెళ్తుండగా సెల్ ఫోన్ కింద పడిపోయింది. కానిస్టేబుల్ రాజు, వెంకన్న ఇనుగుర్తిలో విధులు నిర్వహించి కేసముద్రం వైపు వస్తుండగా సెల్‌ఫోన్ కనిపించింది. ఆ ఫోన్‌కు తీసుకొని వచ్చి ఏఎస్సై సాంబయ్య చేతులమీదుగా బాధితుడు మహేందర్‌కు అప్పగించారు. సెల్‌ఫోన్ అప్పగించిన కానిస్టేబుల్ మహేందర్ కృతజ్ఞతలు తెలిపారు.

సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

డోర్నకల్, డిసెంబర్ 12: ఇందిరమ్మ ఇళ్ల సర్వేను యాప్‌లో పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ కృష్ణవేణి అన్నారు. గురువారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల యాప్‌పై పంచాయతీ కార్యదర్శులు, టీఏలు, సీసీలకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్వేలో ఎలాంటి తప్పులు దొర్లకుండా లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం శంకర్‌నాయక్, ఏపీవో పార్థసారథి, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు అమలు చేయాలి

డోర్నకల్ : ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు శెట్టి వెంకన్న డిమాండ్ చేశారు. గురువారం పెరుమాండ్లసంకీస గ్రామంలో సీపీఎం ఆధ్వర్యంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆరు గ్యారెంటీలు అమలుచేయడంలో సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి లేదన్నారు. వంటగ్యాస్ సబ్సిడీ 20 శాతం మంది లబ్ధిదారులకు కూడా రావడం లేదన్నారు. అర్హులైన రైతులందరికీ ఇంకా రూ.2లక్షలు రుణమాఫీ జరగలేదన్నారు. రైతుభరోసా, వృద్ధులకు, దివ్యాంగులకు పింఛన్ పెంపు ఊసేలేదన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు వెంకట్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బొబ్బ లక్ష్మి, నాయకులు కొండయ్య, శ్రీను, జాహీర్‌ఖాన్ పాల్గొన్నారు.

పన్ను విధింపులో వివక్షను వీడాలి

చిన్నగూడూరు (మరిపెడ) డిసెంబర్12: మున్సిపల్ ఆదాయానికి ప్రధాన వనరులైన ఇంటి పన్ను విషయంల్లో అధికారుల తీరు వింత రీతిలో కొనసాగుతుందని, ధనవంతులకు లక్షల్లో మాఫీచేస్తూ కఠినంగా వ్యవహరిస్తున్నారని సీపీఎం మండల నాయకులు బాణాల రాజన్న తెలిపారు. మున్సిపల్ కేంద్రంలో పార్టీ సమావేశం అనంతరం అధికారుల తీరుపై నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పట్టణంలోని కొన్ని ఎకరాల్లో విస్తరించి ఉన్న ఓ ప్రైవేటు పాఠశాలకు రూ.లక్షల్లో ఉన్న ఆస్తిపన్నుకు బదులు రూ.10వేలుగా నామమాత్రపు విధించినట్లు ఆరోపించారు. సామాన్య ప్రజల గృహాలకు మాత్రం వేలల్లో పన్ను విధిస్తూ ముక్కుపిండి మరీ వసూలు చేస్తున్నారన్నారు. అధికారుల తీరు మార్చుకోకపోతే పెద్దఎత్తున ఉద్యమం చేపట్టనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాము, గణేశ్, చిన్న మల్లయ్య, మమత, శ్రీదేవి, కిషన్, నాగన్న, ఏసు, కోట్యానాయక్, సోమన్న, రాజు ఉన్నారు.

గుంతలను పూడ్చిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

తొర్రూరు : సామాజిక సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు పాలుపంచుకోవాలని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బరిగెల నారాయణ అన్నారు. గురువారం డివిజన్ కేంద్రం అంబేద్కర్‌నగర్ సమీపంలోని తొర్రూరు-మహబూబాబాద్ రోడ్డులో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శ్రమదానం నిర్వహించారు. నెల్లికుదురు రోడ్డుపై ఉన్న గుంతలను విద్యార్థులు పూడ్చివేశారు. కార్యక్రమంలో స్వరూప్, భారత్, శైలేష్, హరీశ్, రాజు, వలంటీర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

తొర్రూరు-మహబూబాబాద్ రోడ్డులో గుంతలను పూడ్చిన విద్యార్థులు

వీడియో మార్పింగ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

నర్సింహులపేట : తెలంగాణ తొలి సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు వీడియోలు మార్పింగ్ చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గురువారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మైదం దేవేందర్ ఆధ్వర్యంలో నాయకులు ఎస్సై బీ సురేశ్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంతో ప్రజలు తిరగబడుతున్నారని, సమాధానం చెప్పలేకనే కేసీఆర్, హరీశ్‌రావు వీడియోలను మార్పింగ్ చేసి సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారని అన్నారు. ప్రశ్నించే వారిపై కాంగ్రెస్ నాయకులు బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో తొర్రూరు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసుమార్తి సీతారాములు, మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ జాటోత్ దేవేందర్, నాయకులు సురేశ్, వీరన్న, వెంకటేశ్వర్లు, లక్ష్మణ్, వెంకన్న, హచ్చునాయక్, వేదయ్య, లింగయ్య, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

ఇనుగుర్తి, డిసెంబర్12: మండలంలోని చిన్నముప్పారానికి చెందిన బీఆర్ఎస్ 9వ వార్డు సభ్యుడు శాల్వ రాములు తల్లి లచ్చమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ గురువారం లచ్చమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన సుజాత చిత్రపటానికి కూడా నివాళులర్పించారు. ఆయన వెంట పీఏసీఎస్ చైర్మన్ గుండా వెంకన్న,గ్రామ అధ్యక్షుడు మహేశ్, రాయిలి గంగాధర్, శేఖర్, ఉపేందర్, రాము, అనిల్, శ్రీనివాస్, రవి, భాస్కర్, శ్రీకాంత్, దేవేందర్ ఉన్నారు.

పంచాయతీ ఎన్నికలకు సహకరించాలి

గార్ల : త్వరలోనే జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలకు అఖిల పక్ష నాయకులు సహకరించాలని ఎంపీడీవో మంగమ్మ కోరారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో అఖిల పక్ష నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియ ప్రక్రియ వేగంగా సాగుతున్నదని, ఇప్పటికే ముసాయిదా ఓటర్లు జాబితాను జీపీల్లో ప్రదర్శించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిల పక్ష నాయకులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, రామారావు, కందునూరి శ్రీనివాస్, జడ సత్యనారాయణ, శ్రీనివాస్, రాము పాల్గొన్నారు.

బస్సు తప్ప ఏ పథకం అమలు కాలేదు..

నర్సింహులపేట, డిసెంబర్ 12: ప్రభుత్వ ఆరు గ్యారెంటీల్లో ఉచిత బస్సు తప్ప.. ఏ ఒక్క పథకం అమలు కాలేదని సీపీఎం నాయకుడు సర్వణ్ ఆరోపించారు. గురువారం మండలంలోని కౌసల్యదేవిపల్లి గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రుణమాఫీ, రైతుబంధు, అభయహస్తం ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకుడు మందుల యాకుబ్, సీపీఎం నాయకులు ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

తొర్రూరు, డిసెంబర్12: మోడల్ స్కూల్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని పీఎంటీఏ జిల్లా అధ్యక్షుడు పరుపాటి కిరణ్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం ఫ్ల కార్డ్స్‌తో ఉపాధ్యాయులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోడల్ స్కూల్ సమస్యలు అనేకమున్నాయని.. పరిష్కారం కోసం దశలవారీగా ఉద్యమాన్ని చేపడుతామన్నారు. జిల్లాలో 8 మోడల్ స్కూల్స్ ఉపాధ్యాయులు భోజనం విరామంలో సమయంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వప్న, నరసింహారావు, లింగయ్య, వెంకన్న, రాజు, బసవయ్య, కోటేశ్వరరావు, వెంకటేశ్, కృష్ణప్రసాద్, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

వాటల్ బాటిల్లో గడ్డిమందు ఘటనపై చర్యలేవి..

తొర్రూరు, డిసెంబర్12 : చెర్లపాలెం ఉన్నత పాఠశాలలో విద్యార్థి వాటర్ బాటిల్‌లో గడ్డిమందు ఘటనపై చర్యలేవని బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు ఈదునూరి ప్రసాద్ డిమాండ్ చేశారు. చెర్లపాలెం ఉన్నత పాఠశాలలో కొద్ది రోజుల క్రితం పాఠశాలలో తన యొక్క వాటర్ బాటిల్‌లో గడ్డిమందు కలపడం జరిగిన ఘటనపై ఇప్పటికీ విచరణ చేపట్టక పోవడం విచారకరమన్నారు. ఇప్పటికైనా ఘటనపై అధికారులు పట్టించుకోని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు శ్రీకాంత్, నాయకులు సంపత్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కొండ చిలువ హతం

చిన్నగూడూరు, డిసెంబర్ 12: ఉగ్గంపల్లిలోని ఓ వ్యవసాయ క్షేత్రంలో కొండ చిలువ హతమైన ఘటన గురువారం జరిగింది. రైతు గుగులోత్ సైదులు కథనం ప్రకారం.. తన వ్యవసాయ క్షేత్రంలో కూలీలు పనిచేస్తుండగా ఒక్కసారిగా పొలంలో ఎదురుపడినట్లు తెలిపారు. కూలీలు భయంతో అరుస్తు పరుగులు పెట్టడంతో చుట్టుపక్కత రైతులు కొండచిలువను చంపారు. కొండ చిలువ 5ఫీట్ల పొడవు పదికేజిల బరువుకలిగి ఉన్నట్లు స్థానిక రైతులు తెలిపారు.

గ్రూప్-2కు పటిష్ట బందోబస్తు

మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 12 : గ్రూప్-2 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ సుధీర్ రాంనాథ్‌కేకన్ తెలిపారు. జిల్లాలో 7,680మంది అభ్యర్థుల కోసం 21 సెంటర్లను ఏర్పాటు చేశారని, అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. ముందస్తుగా జిరాక్స్ సెంటర్లను సైతం మూసివేస్తామన్నారు. పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదు గురు మించి గుంపులుగా ఉండొద్దని, ఎలాంటి సభలు, సమావేశాలు ర్యాలీలు, డీజేలు, ప్రచారాలకు అనుమతి లేదన్నారు. జిల్లాలోని రాజకీయ నాయకులు, విధ సంఘాలు సహకరించాలని కోరారు.

నేడు పాలకమండలి ప్రమాణ స్వీకారం

కురవి, డిసెంబర్ 12 : కురవి మండల కేంద్రంలోని ప్రముఖ భద్రకాళీ సమేత వీరభద్రస్వామి ఆలయ పాలకమండలి ప్రమాణ స్వీకారం నేడు(శుక్రవారం) నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి సత్యనారాయ